... ఈ వారపు పెద్దగాథ...

# నవజ్యోతి

'అవనీంద్ర'

సంసార జీవితంలో ఎప్పటికైనా దంపతులకు కలిగేది తమ పవిత్ర కుటుంబ జీవితఫలాన సంతానప్రాప్తి కలగాలనీ, ఆ సంతాన ఫలాన్నే చూసుకుని, ఆ బిడ్డ అత్యున్నతాభివృద్ధికోసం తాము శేష జీవితం త్యాగంలో ధారపోయాలనీ, అనే తీవ్ర వాంఛ. కాని తామొకటి తలుస్తే దైవం మరొకవిధంగా నిర్ణయిస్తాడు. ఇది ప్రకృతి సహజం.

వాళ్ళది చక్కటి కుటుంబం. పాధంగా గడుపుకోని, తనకున్న ఆస్తి తక్కువ ఐనా వచ్చిన కొద్ది ఆదాయంతోనే, తృప్తిగా జీవించే స్వభావం రామమూర్తిది. అతనికి తగిన భార్య సీతమ్మ. ఇంట్లో ఎన్ని ఇబ్బందులు వస్తున్నా, ఓరిమితో భరించి, సరళంగా జీవనాన్ని గడపగలిగే ఉదారమైన స్వభావం కలది. రామమూర్తికీ సీతమ్మకూ పరస్పరం ఎంతో అనురాగం. సీతమ్మ, కొంచెం పూర్వాచారాలమీద నమ్మకం ఉన్న అమాయకురాలు. రోజూ కోడికూతతో లేచి స్నానం ఆచరించి, తులసిపూజ యథావిధిగా చేసిగాని చెరువుకు వెళ్ళదు. రామమూర్తికి కూడా తెల్లవారుఝామున లేచే అలవాటు. ఇంటి చుట్టూ పెద్ద ఆవరణ ఉంది. దానిని వృథాపోనిచ్చేవాడు కాదు. వంగతోటగాని, బెండతోటగాని వేసి, దానిని ఫలవంతం చేసి, రోజూ కూరకు లోటు లేకుండా చేసేవాడు. ప్రొద్దున్నే పాట్లకు కుదుళ్ళుచేసి, పాలేరుకుఱ్ఱవాడిచేత దగ్గరలో చెరువునుంచి నీళ్ళు తెప్పించి, దగ్గరుండి పుష్కలంగా యించేవాడు. అందుచేత ఎప్పుడూ మొక్కలు నవనవలాడుతూ ఉండేవి. ఎవరైనా చుట్టపుచూపుగా అతనింటికి వచ్చే ముందటి ఆవరణ చెట్లూ మొక్కలూనూ. వచ్చీ వెళ్ళే ప్రతి తెలిసిన పెద్ద మనిషి "ఏమోయ్ రామమూర్తీ, నీయిల్లు చూడటానికి ముచ్చటగా ఉంటుందోయ్. మీ యింటికి వస్తే వెళ్ళ బుద్ధి కాదు. నీకున్నంత ఓపిక మరింకెవ్వరికి లేదు" అని పొగడకుండా ఉండలేదు.

కాని ఆ దంపతుల ఆనందానికి ఒకటే లోటు. అది పెద్ద తీర్చలేని లోపంగా కనిపించుతోంది. దైవం వారికింకా సంతానభిక్ష నివ్వలేదు—వారి కాపరం ప్రారంభమయి అప్పటికి పదేళ్లు కావచ్చింది. దానికి సీతమ్మ ఎంతో దిగులుపడుతూండేది. పెద్ద ముత్తయిదువుల సలహాతో, పూజలూ, పురస్కారాలూ ప్రారంభించింది. ప్రతి శుక్రవారం దేవునికి పూజచేసి, తను ఉపవాసం ఉండి, ఏ యువతినైనా, ముత్తయిదువను పిలిచి, ఫలమో, పుష్పమో, ఏదో తోచింది, లభ్యమైనదీ అర్పించుకుండేది.

ఊళ్ళో పెద్దమ్మలంతా, అందులో సీతమ్మ మీద అపేక్ష గల ముసలమ్మలు ఎప్పుడూ దేవునికి దణ్ణం పెట్టుకుంటూ ఉండేవాళ్ళు "పూ సీతమ్మ కడుపున ఒక కాయైనా కాయరాదా" అని.

... ... ...

పెద్దవాళ్ల అందరి చలవనా ఒక మొగపిల్లవాడు కలిగాడు. పిల్లడు బోర్లపడితే పడతులందర్నీ పేరంటానికి పిలిచి, ముద్దకుడుములు పంచిపెట్టింది. "అన్నప్రాశన" రోజున, ఊళ్లో ఉన్న బంధువులందర్నీ పిలిచి, పెద్ద విందు చేసింది. రామమూర్తీ, పిల్లడికి నెలలు వస్తున్న కొద్దీ, వాడి చేష్టలు చూసి ఎంతో ఆనందపడిపోయేవాడు.

# 10 కారణాలు: నెంబర్ టెన్ ముందడుగుకు

1 అందులో వాడబడింది అత్యుత్తమమైన వర్జీనియాపొగాకు

2. అది మంచి ప్రవీణతగలవారిచే బ్లెండు చేయబడింది.

3. అది నిర్దుష్టంగా ప్యాకు చేయబడి వుంది

4 అది శ్రేష్ఠ రకపు కాగితంలో చుట్టబడి వుంది

5 అది వినిర్మలారోగ్య పరిస్థితుల్లో తయారు చేయబడి వుంది

6 అది మీ కంఠనాళానికి ఏమాత్రం హాని చెయ్యదు.


7 లక్షలాది ప్రజలు వుపయోగించి తృప్తిపొందిన అనుభవంతో అది ఖ్యాతిగాంచి వుంది.

8. అది విఖ్యాతమైన కారల్ టన్ కంపెనీవారిచే పై తయారు చేయబడివుంది.

9. అది వెలకు అనుగుణమైన అనూన శ్రేష్ఠతగలది

ఒక్క మాటలో నెంబర్ టెన్ ముందడుగుకు కారణం ఏమంటే—

10 ఆజాతి సిగరెట్లలో అది నిరుపమానమైంది.




**నెంబర్ టెన్ వర్జీనియా**

MVX 233 TG

సీతమ్మ చంక విడిస్తే, రామమూర్తి చంకలో ఉండేవాడు పిల్లడు. ఈవిధంగా పిల్లవాణ్ణి చంక దించేవాళ్లు కాదు. ఊళ్ళోవాళ్లంతా పిల్లవాడి అందాన్ని చూసి ముచ్చటపడుతూ ఉండేవాళ్లు. "అలాటి పిల్లవాణ్ణి కన్నందుకు ఆ దంపతు లెంత అదృష్టవంతులమ్మా!" అని కుఱ్ఱవాడు వచ్చీరాని మాటలు అంటూ ఉంటే వాళ్లకి ఎన్నోసార్లు చెప్పుకొని మురిసిపోతూండేవాళ్ళు ఆ దంపతులు ఆ కుఱ్ఱవాడికి ముద్దుగా "అరవిందం" అని పేరు పెట్టుకున్నారు. నిజంగా ఆ కుఱ్ఱని ముఖం అరవిందంలాగానే ఉండేది. "దైవం మనల్ని కరుణించాడు జన్మలు తరించినయ్. ఇక మనకు అరవిందం క్షేమంకన్నా ఇంకేం కావాలి" అని ఇద్దరూ సంతృప్తితో ఆనందించుతూ ఉండేవాళ్లు

... ... ...

కుఱ్ఱవాడికి ఏడాది వెళ్ళింది. పుట్టినరోజు పండగనీ, అందులో మొదటి పుట్టినరోజనీ పెద్ద సంతర్పణ చేశారు. ఊరుకి ఊరూ ఆ ఇంటివద్దే ఉంది ఆ నాడు! రామమూర్తిమీద అభిమానమున్న రైతులంతా "అయ్యగారూ, కలకాక కలకాక నేటికి ఒక పిల్లవాడు మీకు కలిగాడు. కలిగినవాడు రత్నంవంటివాడు. మీరు ఎంతో పుణ్యాత్ములు. సీతమ్మగారి పాతివ్రత్యమేనండి ఇదంతా. మీ రలతా చల్లగా ఉండాల మీ అబ్బాయి నూరేళ్లు బతకాల" అని కుఱ్ఱవాణ్ణి కృతజ్ఞతాపూర్వకంగా ఆశీర్వదించి వెళ్ళిపోయారు. భోజనానికి వచ్చిన ప్రతి బంధువూ, కుఱ్ఱవాణ్ణి ఎత్తుకొని ముద్దాడకుండా వెళ్ళలేదు

"అమ్మాయీ, సీతమ్మ తల్లీ, నీ కోరిక ఫలించింది నీ అదృష్టమమ్మా. అరవిందం పెరిగి పెద్దవాడై, మీ జన్మల్ని ధన్యం చెయ్యాలి" అని సీతమ్మని కుఱ్ఱవాణ్ణి పెద్దమ్మలంతా ఆశీర్వదించి వెళ్ళారు

అరవిందానికి కొద్ది సుస్తీగా ఉందంటే ఎంతో ఆదుర్దాపడిపోయేవాళ్ళు. పిల్లవాణ్ణి విడచేవాళ్ళు కాదు. రక్షరేకలు కట్టేవాళ్లు. దిష్టి పరిహారం చేసేవాళ్ళు. ఊళ్లోవున్న శాస్త్రుల్లగారిదగ్గరకు మందుకూ మాకుకూ పరుగెత్తేవాళ్ళు. అరవిందాన్ని అంత ప్రాణప్రదంగా కాపాడుకుంటున్నారు. ఆ కొద్ది సుస్తీయే, జ్వరంలోకి దింపితే వెయ్యి దేవుళ్ళకి మొక్కుకునేవాళ్ళు "పిల్లవాడు చల్లగా ఉంటే, ఫలానిది ఫలానిది చేస్తా"మని.

అరవిందానికి రెండేళ్ళు దాటినై. ఇంట్లో, తప్పటడుగులు వేస్తూ, వచ్చీరానిమాటలు అంటూ, తల్లిదండ్రులను బాధించకుండా ఎప్పుడూ ఆడుకుంటూండేవాడు. ఇంట్లో వంటచేసికుంటూ తల్లి సీతమ్మ పిల్లవాణ్ణి పలకరించుతూ ఆడిస్తూ ఉండేది. బైట అరుగుమీదకు వస్తే రామమూర్తి పేపరు చదువుకుంటున్నా రాట్నం వడుకుతూన్నా పిల్లవాణ్ణి ఒక కంట చూస్తూండేవాడు.

ఒకరోజున ప్రొద్దున పిల్లవాడికి నీళ్ళు పోసి లాగూ చొక్కా తొడిగి, మధ్య [illegible]లో కూర్చోబెట్టి ముందర రెండు గిలక్కాయలు లక్కపిడతలు పెట్టి దొడ్డిలోనికి ఏదో పనుండి వెళ్ళింది. రామమూర్తి రాట్నం వడుకుతూ బయట అరుగుమీద కూర్చున్నాడు. హఠాత్తుగా పిల్లవాడు గుక్కపెట్టి ఏడవటం ప్రారంభించాడు. వినీవినడంతోటే దొడ్లోంచి సీతమ్మ, వాకిట్లోంచి రామమూర్తీ పరుగెత్తుకొచ్చారు. "ఏమిటిరా, నాయనా, ఎందుకురా అంత ఏడుపూ!!" అని కుర్రవాణ్ణి చంకన బెట్టుకుంది. రామమూర్తి తుండుగుడ్డతో కళ్లనీళ్లు తుడిచి, సీతమ్మ వెంటే నడుస్తున్నాడు. పిల్లవాడు మాత్రం ఏడుపు మానలేదు. అదేవిధంగా ఏడుస్తున్నాడు. ఎందుకో కారణం ఇదరికీ తెలియకుండా ఉంది. కొంచెం గాభరాపడ్డారు. ఇంకేముంది కనురెప్పపాటు కళ్లు తేలవేసాడు, ఏడుపు లేదు. "అమ్మో పిల్లవాడు అదోవిధంగా ఉన్నాడండీ కళ్ళు తేలేసాడూ! నాయనా! నాయనా! ఏమిటిరా?" అని తల్లి అమితభయంతో విలపించింది. పిల్లవాడు కట్టెగ మారబోతున్నాడు! పొట్ట ఊరికే ఎగరేస్తున్నాడు. "ఏమండీ శాస్త్రుల్లగారి దగ్గరకు పరుగెత్తండీ అయ్యో! అయ్యో!" అని ఏడుస్తుంది. రామమూర్తి మనసు మనసులో లేనివాడై అప్పటికి లేచుకొని శాస్త్రుల్లగారి దగ్గరకి పరుగెత్తాడు వీళ్ల గాభరాకి పక్క ఇళ్లలోవాళ్లు చేరిపోయేవాళ్లు ఆ పిల్లందగ్గర మూగారు. విడ్డూరంగా చూసారు! ఎవళ్లూ ఏమిటో కనుక్కోలేకపోయారు సీతమ్మకి ఒళ్ళే తెలియలేదు. ఎప్పుడూ కంటనీరు పెట్టనిది అమితంగా దుఃఖపడిపోయింది పిల్లవాణ్ణి ఆమె చేతుల్లోకి తీసికొంది ఒక పెద్దమ్మ. ఇంతలో శాస్త్రుల్లగారు వచ్చారు. ముక్కుల్లో చెవుల్లో వెల్లుల్లిరసం పోసారు. ఏమీ లాభంలేకపోయింది. కాళ్లూ చేతులూ చల్లబడిపోయాయి. అందరూ తెల్లముఖాలు వేసారు. "అయ్యో, కలిగిన ఒక్క

పనికూడా దక్కదేమో!" అని అందరూ భయపడ్డారు. చిన్నబిడ్డ గుణం అని శాస్త్రుల గారు చెప్పి, ఇక చిన్నచిన్న వైద్యాలతో లాభం లేదని పక్కనున్న కూద్రుణ్ణి పిలిచి, ముఖం మీద, వెనక మెడమీద పొగచుటతో కాల్పించాడు. బొడ్డుచుట్టూ, ఏదో పట్టీవేసి, కొంతసేపు ఆముదంతోనూ తమలపాకులతోనూ కాయించాడు. ఇట్లా విడవకుండా వైద్యం చేసేటప్పటికి కుర్రవాడు కొంచెం కదిలి కెవ్వుమని ఏడ్చాడు. అందరూ ఒక్కసారిగా ఏకకంఠంతో "పిల్లవాడు బతికాడురా" అని ఆనందధ్వనులు చేసారు. అప్పటికే స్పృహతప్పి పడిఉన్న సీతమ్మ పిల్లవాడు కెవ్వున కేక వెయ్యడంతో "అయ్యో, నా నాయనా" అని పిల్లవాడి దగ్గరకు పరుగెత్తింది. ఏకధారగా కళ్ళనీళ్ళు కారుస్తూ, నిరాశతో కట్టెబారిన రామమూర్తి ముఖంలోంచి ఒక చిరునవ్వు వెలువడింది

పిల్లవాణ్ణి ఎత్తుకున్న పెద్దమ్మ అంతకు క్రితమే మొక్కుకుంది పిల్లవాడు బతికి బాగుంటే పుట్టువెంట్రుకలు ఇస్తానని. సీతమ్మ ఏడుకొండల వెంకటేశ్వరుడికి ఇరవై బంగారపు బిళ్ళలహారం సమర్పించుకుంటానని మొక్కుకుంది. పిల్లవాడు కొంచెంసేపటికి కళ్ళు తెరచి చూడటం ప్రారంభించాడు ఇక ఫరవాలేదు మీరేమీ గాభరా పడ నవసరంలేదని శాస్త్రులగారు అభయమిచ్చి వెళ్ళిపోయారు వచ్చిన అందరూ సీతమ్మతల్లి పాతివ్రత్యంవల్లే పిల్లవాడు మళ్ళా వాళ్ళకు దక్కాడని అనుకుంటూ వెళ్ళిపోయారు.

పిల్లవాడికి మెత్తగా చక్కగా పక్క వేసి సీతమ్మ విసురుతూ పక్కన కూర్చుంది. రామమూర్తి పిల్లవాణ్ణి కనిపెట్టుకుని అక్కడే పచారీలు చేస్తున్నాడు. దంపతులిద్దరికి ఆ రోజున భోజనమే లేదు. ఆ రోజు సరిగా ఉన్నాడు తరువాత రోజుకి పూర్తిగా తగ్గి కులాసాగా ఉన్నాడు. అంతా ఆ దేవుని కరుణేనని దేవుని స్తుతించారు. రామమూర్తీ సీతమ్మా, ఇకనుంచి పిల్లవాణ్ణి మరీ వేయికళ్ళతో కనిపెడతూ వచ్చారు. పిల్లవాడి వెంట సీతమ్మో లేక రామమూర్తియో విడవకుండా ఉండేవాళ్ళు.

ఒకరోజున మొక్కుకున్న పెద్దమ్మ వచ్చి చెప్పింది. "నీ అదృష్టమే, అమ్మా ఇంకా నీ పిల్లవాడికేం ఫరవాలేదు. చిరాయువు అవుతాడు. కాని నేనారోజున ఒక కోరిక కోరుకున్నాను. వెంకటేశ్వరుడికి పిల్లవాడి పుట్టువెంట్రుకలివ్వాలని—ఎప్పుడో ఒక శుభమైన రోజు చూసుకుని తిరుపతి వెళ్ళి మొక్కు తీర్చికోరండమ్మా" అని.

"దానికేం, రత్తమ్మత్తయ్యా, పిల్లవాడు చల్లగా ఉండాలికాని ఎన్ని మొక్కులైనా తీరుస్తాను. నేనూ మొక్కుకున్నానమ్మా ఇరవై బంగారు బిళ్ళలహారం సమర్పించుకుంటానని. తప్పకుండా వెళ్ళి, మొక్కు తీర్చుకోవస్తాం అత్తయ్యా అయినా మీ పెదవాళ్ళ చలవమ్మా. నువ్వారోజున నాకపోతే, పిల్లవాడేమయ్యేవాడో నా ఒళ్ళు నాకు తెలియదు. కళ్ళు బైర్లు కమ్మిపోయినయ్ నిజం చెప్పొద్దత్తయ్యా. నా చేతుల్లోంచి పిల్లవాణ్ణి నువ్వు తీసికొన్నతరువాత ఏం జరిగిందో నాకేమీ తెలియదమ్మా పిల్లవాడి కేక విని తెలివివచ్చింది!"

"ఇంకా ఫరవాలేదు. నీ పిల్లవాడు నీకు దక్కాడు" అని ధైర్యంచెప్పి వెళ్ళింది రత్తమ్మ.

... ... ...

ఒక శుభదినాన తిరుపతి వెళ్ళి రామమూర్తీ సీతమ్మా మొక్కు తీర్చుకొవచ్చారు. పిల్లవాడికి ఏడేళ్ళు దాటినై. అక్షరాభ్యాసం రోజున ఇది





బిటా కేఫిన్
(తలనొప్పి బిళ్ళలు)
అన్ని నొప్పులను జ్వరము పోగొట్టును.
తలనొప్పి, పంటినొప్పి, కాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నిద్రలేకుండుట, స్త్రీల బహిష్ఠ నొప్పులు, అలసట, మలేరియా, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.
పొట్లం 3 బిళ్లలు 1 అణా
అన్ని మందుల షాపులలోను లభ్యమగును.
Stockists
Messrs, Dadna & Co, P T, Madras
Manufacturers
**BOMBAY TABLET MFG. CO.**
P. O Box No 2092. BOMBAY. 2

వరలో కన్న మరి యెన్నోరెట్లు హెచ్చుగా చేసుకున్నారు. బళ్ళో పిల్లల్నీ పిలిచి ఫలహారాలు పెట్టించారు. అరవిందాన్ని బతికించిన శాస్త్రులగారికి చదువుచెప్పబోయే ఉపాధ్యాయులవారికీ చెరో పంచలచాపూ పెట్టారు. ఊరందరినీ భోజనానికి పిలిచారు. ఆ ముచ్చటా ఈ ముచ్చటా తీర్చుకున్నారు అరవిందాన్ని పెంచే విషయంలో ఎంత వ్యయమైనాసరే చేద్దామని రామమూర్తి నిశ్చయించుకున్నాడు. సీతమ్మ పిల్లవాడు చల్లగా ఉంటే చాలు ముష్టి ఎత్తైనా బ్రతుకుదాం. కలిగే పిల్లలా ఇక లేరు. కోరికలన్నీ అరవిందంమీదుగానే తీర్చుకుందామనుకున్నది సీతమ్మ.

అరవిందం చదువు ప్రారంభించాడు. చాల ఉత్సాహంగా తెలివిగా చదివి ఊళ్ళో ఎలిమెంటరీ చదువు పూర్తిచేశాడు తన పదకొండో యేటికి. రామమూర్తి చదవుకోసం అరవిందాన్ని బస్తీపంపిద్దామనుకుంటున్నాడు. కుఱ్ఱవాణ్ణి ఒక్కణ్ణీ పంపటానికి యిష్టంలేదు. వాళ్ళుకూడా వెళ్ళి ఉందామంటే ఇక్కడ ఇల్లూ గొడ్లూ పాడైపోతయ్యనే భయం.

“ఏమే ఏమంటావ్. మనవాణ్ణి బస్తీలో చేర్పించాలి నాకేమీ తోచటలేదు. కుఱ్ఱవాడి వెంట వెడదామా అంటే ఉన్నకాస్త పొలం నాశనం అవుతుంది. నాకేం తోచటంలేదు, ఏమంటావ్? అని అడిగాడు సీతమ్మని,

“నాకూ అదే తోస్తోందండీ. కాని వాడు బతికి బాగుంటే అదే కావల్సింది. వాడి చదువుకోసం ఏదైనా త్యజించాల్సి ఉంది. వాడు పెరిగి పెద్దవాడై, సంపాదించుకుంటే వాడిదగ్గిరే ఉంటూ. అందాకా వాడిమీదే మనస్సుపెట్టుకో బతుకుదాం. ఏంచేస్తాం” అని తెలివిగా ధైర్యం చెప్పింది. రామమూర్తికీ అదే తోచింది. ఇక తెగించి, దగ్గరఉన్న కుడివాడకు పంపించాడు. ఎవరో ఒక దూరపు బంధువు ఉంటే అతనికి వప్పగించి హైస్కూలులో ఫస్టుఫారంలో చేర్పించి వచ్చేశాడు. ప్రతివారం ఉత్తరం వ్రాయమన్నాడు. వీలుగా ఉన్నప్పుడల్లా, వెళ్ళి చూసివస్తూండేవాడు. సీతమ్మమాత్రం అరవిందంమీదే మనస్సుపెట్టుకో బతుకుతోంది. వాడి ఆరోగ్యం, చిరాయువుకోసం వెయ్యి దేవుళ్లకు మొక్కుకుంటూ కాలం గడుపుతోంది!

... ... ...

అరవిందం స్కూలుఫైనలు పూర్తిచేశాడు. పై చదువుకు పంపించాలని రామమూర్తికి ఉద్దేశ్యం ఉంది. కాని తాహతు ఉందా లేదా అనేదే ఆలోచించాల్సింది. దానికి అతడు లెక్కచేయలేదు. తల తాకట్టుపెట్టినా చదువుచెప్పిస్తాడు. అరవిందాన్ని బందరు కాలేజీలో ఇంటర్‌లో చేర్చాడు.

అరవిందం స్కూలుఫైనలువరకూ ఏదోవిధంగా తెలివితేటలతో నెట్టాడు. బస్తీ అలవాట్లు అయినయ్. సిగిరెట్లు, సినిమాలు ఇది మామూలుగా ప్రతి విద్యార్థివద్దా చూస్తూవున్నా, ఇతనిలో మరింత ఎక్కువగా ప్రబలంగా కనుపించినయ్. ఇక తనకు చదవక్కర్లేకండానే చదువు దానంతట అదే వచ్చేస్తుందన్న గర్వం అతనిలో ఎక్కడో అంకురించింది. అది రానురాను హెచ్చింది. దాని వల్ల చెడుసాంగత్యం అలవడింది.

కాని ఇంటిదగ్గర రామమూర్తి అరవిందం బాగా చదువుతున్నాడన్నే నమ్మకంపెట్టుకుని కొడుకు ఎంత డబ్బు పంపించమంటే అంతా పంపించేవాడు. తను ఇంటిదగ్గర ఎంత ఇబ్బంది పడుతున్నాసరే, లెక్కచేసేవాడుకాదు. అందుకోరకు కొంత భూమి అమ్మివేయాల్సివచ్చింది. ఆ అమ్మడంతో కాని అరవిందం ఇంటర్ చదువు పూర్తి కాలేదు. అరవిందం ఆ సంవత్సరం ఇంటర్ ప్యాస్ కావటం చాలా అదృష్టం. ఒకటి రెండు మార్కులు తక్కువైనా తప్పిపోయేవాడు. దానికి అందరూకూడా అరవిందం అదృష్టంకాని వేరు కాదని అనుకున్నారు.

... ... ...

బి.ఎ. లోకి వచ్చేటప్పటికీ, అన్ని వ్యసనాలూ పూర్తిగా అలవడినయ్- మొదటిరోజుల్లో కాలేజీకి వెళ్ళినా, తరువాతతరువాత నాగాలుపెట్టడం ప్రారంభించాడు. స్త్రీసాంగత్యంకూడా కలిగింది. దాంతో చదువుమీద దృష్టి పూర్తిగా తగ్గింది. ఊరికే ఇంటిదగ్గర్నుంచి డబ్బు తెప్పించుకోవటం, ఇష్టమైన రీతిని ఖర్చుపెట్టటం. పాపం రామమూర్తి అమాయకుడు కావటంచేతా, అంత చదువుకున్నవాడు కాకపోవటంచేత, అరవిందం విద్యావంతుడవుతున్నాడనే మనస్సులో ఉప్పొంగిపోతున్నాడు. ఎంత డబ్బైనా ఋణంచేసి పంపుతున్నాడు.

కాని సీతమ్మ ఆరోగ్యం అప్పటికే కొంచెం చెడింది. అంత లెక్కచెయ్యలేదు ఆమె. రామమూర్తికి అంతగా ఆమె అనారోగ్యంగా ఉందని

మొదట్లో గ్రహించుకోలేరు సీతమ్మ తన అనారోగ్యాన్ని చెప్పి, రామమూర్తిని బాధపెట్టదలచలేదు కొద్దిదానికి లెక్కచెయ్యకూడదని ఆమె భావన ఊళ్ళోవాళ్ళంతా రామమూర్తి కొడుకు కోసం ఎంతైనా త్యాగంచేస్తున్నాడనీ కాని బుణాలపాలై పోతున్నాడేమోనని భయంవేసింది కొందరికి. అందులో అతనికి మరీ ఆప్తులుగా ఉన్న వారికి—

సీతమ్మ ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. మంచం ఎక్కవలసి వచ్చేటంతవరకూ ఎంతో తోసుకో తిరిగింది. రామమూర్తి గ్రహించి మందులు ఇప్పించటం ప్రారంభించాడు. కాని ముదిరిన తరువాత గ్రహించటంవల్ల మంచమే ఎక్కవలసి వచ్చింది సీతమ్మ డాక్టర్లు క్షయ యేమోనని అనుమానపడటం ప్రారంభించారు కాని త్వరగా బైటకు చెబితే ఎక్కడ రామమూర్తి గాభరా పడిపోతాడో అని దాచి మందులు మాత్రం ఇస్తున్నారు.

అరవిందం కాలేజీకి వెళ్ళటం మానేశాడు. ఒక వేశ్యఇంట్లోనే కాలక్షేపం. డబ్బు అంతా దానికి ధారపోశాడు, ఇంటిదగ్గర తల్లిదండ్రులు ఏమైపోతున్నారో అనే ఆలోచనకూడా వస్తున్నట్టు తోచటంలేదు. చూచి చాలకాలమైనా ఇంటికి వెళ్లేముఖంలా మాత్రం లేదు తండ్రి ఒక్కమాటు చూచి వెళ్ళమనగా వ్రాస్తే 'నేను రావటానికి వీల్లేదు పరీక్షరోజులు దగ్గరకు వస్తున్నాయి చదువు చెడిపోతుంది ఇప్పుడు మాత్రం రాను' అని ఉత్తరం వ్రాసేవాడు. పోనీ వాడికి తల్లి అనారోగ్యం సంగతి తెలుపుతే ఎక్కడ అశ్రద్ధ పడిపోతాడో, చదువుకుంటున్నవాణ్ణి చెరపటం ఎందుకని మనస్సులో వాడి ఔన్నత్యంకోసమే, మేడలు కట్టుకుంటూ కొండంత ఆశ పెట్టుకొనున్నాడు రామమూర్తి.

ఒకసారి సీతమ్మ మంచందగ్గిరకి రామమూర్తిని పిలిచి "అబ్బాయిని చూడాలని ఉంది వాణ్ణి చూసి ఎంతోకాలం అయింది 'అమ్మ కులాసాగా లేదు ఒక్కసారి ఇప్పుడైనా చూసివెళ్ళు' మని వ్రాయండి. ఒకటి రెండురోజులు పోయినా మాత్రం ఫరవాలేదు. నేను ఎంతోకాలం బతకనని భయంగా ఉంది. నా కళ్ళఎదుటే, వాడి వివాహం ఐపోతే చూసి కళ్ళు మూస్తాను. నా కోరిక తీర్చాలి నాకేమిటో ఇక బతకనని భయం వేస్తోంది. ఒక్కసారి...ఉత్తరం... వ్రాయండి అని మనస్సులో ఇదివరకునుంచీ దాచిపెట్టిన కోరిక, చెప్పలేక, చెప్పలేక ఇప్పటికి బైటకు చెప్పగలిగింది.

నిజంగా రామమూర్తి కళ్ళల్లో నీళ్ళు గిఱ్ఱున తిరిగినయ్! విని గాభరా పడ్డాడు. ఏమో నిజమే ననిపించింది. చూడటానికి సీతమ్మ చిక్కి శల్యమైపోయింది. ఇంతవరకు తనకు రోగమేమిటో తెలియదు. మందుమాత్రం ఇప్పిస్తున్నాడు.

... ... ...

అరవిందానికి ఉత్తరం వచ్చింది

"అబ్బాయికి—అమ్మ చాలా చిక్కిపోయింది. జబ్బేమిటో డాక్టర్లు చెప్పలేకుండా ఉన్నారు. నిన్ను చూడాలని ఎంతో అనుకుంటోంది. నువ్వు వచ్చేలోపుగానే అమ్మ ఉంటుందో ఉండదో! వెంటనే బయలుదేరి రా. ఈ ఉత్తరమే టెలిగ్రాంగా భావించుకో. వేరే అడ్డు ఉత్తరం వ్రాయను. ఇది అలాటి సమయం కాదు."

గ్రహించు,

రామమూర్తి.

అప్పుడే తను అలవాటుగా వెళుతున్న వేశ్య ఇంటినుంచి వచ్చాడు రాత్రి పదిగంటలవేళ. ఈ ఉత్తరం ఎప్పుడు వచ్చి గదితలుపుల ముందర ఉందో తెలియదు. వెంటనే తల గిఱ్ఱున తిరిగినట్లయింది. తను ఇంత గుడ్డివాడై, ఒళ్ళు తెలియకుండా చదువు చెడగొట్టుకుని వ్యసనాలకి లోబడ్డానని తలుచుకుంటే తన శరీరంమీద తనకే అసహ్యం కలిగింది. గాఢంగా పెంచిన మాతృమూర్తి 'సీతమ్మ' తన కళ్ళఎదుట కట్టినట్లయింది తెలివి వచ్చింది. మూఢత్వంలోంచి మేలుకున్నాడు—తండ్రి తనకోసం చేస్తున్న త్యాగాన్ని గ్రహించటంతోటే, కళ్ళవెంట అప్రయత్నంగా నీళ్లు బొటబొట కారినయ్. వెంటనే ప్రయాణమయ్యాడు.

... ... ...

అరవిందం గడపలో అడుగుపెట్టంగానే రామమూర్తి వచ్చి ఒక్కసారిగా కావిలించుకొని గొల్లుమన్నాడు. "ఇప్పుడు వచ్చావా నాయనా...!" అని ఇంకా ఏదో అనబోయి మాట పెకలక రామమూర్తి చేతుల్లో తలదాచుకున్నాడు.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras
and published by V KALIDAS, at 12 Thambu Chetty Street, Madras
Editor V KALIDAS Associate Editors Andra Seshagiri Rao B A Midda Viswanadham